ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
15-11-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 70 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## ప్రధాని మోడీకి అత్యుత్తమ పురస్కారం

జయభేరి, న్యూ డిల్లీ, నవంబర్ 14:

కరేబియన్ దేశమైన డొమినికా దేశం గురువారం ఆ దేశ అత్యున్నత పురస్కారం 'కామన్వెల్త్ ఆఫ్ డొమినికా' అనే పురస్కారాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రకటించింది. కోవిడ్19 మహమ్మారి కాలంలో భారత్ అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించారు.2021 ఫిబ్రవరి నెలలో దాదాపు 70,000 డోసుల 'ఆస్ట్రాజెన్కా కొవిడ్19 వ్యాక్సిన్ ను ఇండియా, డొమినాకా దేశానికి పంపింది. ప్రధాని మోడీకి ప్రకటించిన ఈ అవార్డును డిమినికా అధ్యక్షుడు సిల్వానీ బర్టన్ ఇండియాకారికోమ్ సమాశంలో ప్రదానం చేస్తారు. అది గయానాలోని జార్జ్ టౌన్ లో నవంబర్ 19 నుంచి జరుగనుంది.



## సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన

జయభేరి, హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20వ తేదిన వేములవాడ పర్యటన ఏర్పాట్లపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. శృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు దేవాలయ అభివృద్ధి పై పలు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంఖు స్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి వేములవాడ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటున్న నేపథ్యంలో భద్రతా చర్యలపై పోలీసులతో చర్చించాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశించారు. సమావేశంలో దేవాలయ మాస్టర్ ప్లాన్, అభివృద్ధి వేధపాఠశాల ఆలయ భూసేకరణ పై చర్చించారు. వేములవాడ నిత్యాన్నదాన సత్రం 10 వేల మంది చేసేలా ప్రణాళిక, నిత్యాన్నదాన సత్రం భవనం మంజూరు చేస్తామన్నారు.



రేపటి పౌరుల మోములో ఈ ఆనందం..

# శాశ్వతం చేయడమే నా సంకల్పం


"రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఏ సన్నబియ్యంతో తింటున్నారో గురుకుల హాస్టళ్లలో ఉంటున్న మా బిడ్డలకు కూడా అదే అన్నం పెట్టాలని చెప్పాం. ప్రభుత్వ హాస్టళ్లలో ఉండి చదువుతున్న ఆ బిడ్డలు తెలంగాణ ఆత్మగౌరవం. భావి భారత నిర్మాతలు. వారికి నాణ్యమైన ఆహారం సరఫరా చేయని వారిపై కఠినమైన చర్యలు తప్పవు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున జరుపుకునే బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేలాది మంది విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించింది. అంగన్‌వాడీ విద్యార్థుల కోసం ప్రత్యేక యూనిఫామ్, ప్రియదర్శిని పేరుతో ప్రత్యేక పాఠ్య పుస్తకాలను సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తో కలిసి విడుదల చేశారు.

జయభేరి, హైదరాబాద్ :

అంగన్‌వాడీ విద్యార్థుల కోసం ప్రత్యేక యూనిఫామ్, ప్రియదర్శిని పేరుతో ప్రత్యేక పాఠ్య పుస్తకాలను సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. '11 నెలల పాలనలో తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిన రోజు. ఈరోజును మరిచిపోలేను' అన్నారు. విద్యా రంగానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. విద్య రంగానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది. అందుకే బడ్జెట్ లో 7 శాతానికి పైగా నిధులు కేటాయించాం. గురుకులాల్లో పిల్లలకు సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలని ఆదేశించాం. అందుకే సన్నాలకు రూ. 500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. నాణ్యమైన భోజనం అందించాలనే డైట్ చార్జీలను పెంచాం. అలాగే కాస్మోటిక్ చార్జీలను

...మిగతాది 2 లో

# ఢిల్లీకి చంద్రబాబు



జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 14:

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. చంద్రబాబు పర్యటనకు ఏపీ భవన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ నుంచి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి కూడా చంద్రబాబు వెళ్లే అవకాశం ఉంది. ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లతో చంద్రబాబు సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లుగా అధికార వర్గాలు చెబుతున్నాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏడీబి రుణాలపై సంతకాలు జరిగాయి. ముందస్తుగా పనులు ప్రారంభించడానికి అవసరమైన అడ్వాన్సులను విడుదల చేయాలని చంద్రబాబు కోరే అవకాశం ఉంది. ఏపీకి కేంద్రం ఇటీవల పలు రకాల నిధులు, పెట్టుబడుల ప్రకటనలు చేసింది. వాటిని ఫాలో అప్ చేసే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన కొన్ని నిర్ణయాలపైనా చంద్రబాబు ఫాలో అప్ చేసే అవకాశం ఉన్నట్లుగా చెబుతున్నారు. ప్రధాని మోదీ, అమిత్ షాలతో ప్రస్తుత రాజకీయాలపైనా చర్చించే అవకాశం ఉన్నట్లుగా చెబుతున్నారు. మరో వైపు ఎన్డీఏ కూటమి బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపైనా బీజేపీ పెద్దలతో

...మిగతాది 2 లో



## గవర్నర్ సరైన సమయంలో నిర్ణయం

జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 14:

కేటీఆర్ అరెస్ట్ పై గవర్నర్ సరైన నిర్ణయం తీసుకుంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ ఊరికే అలా నిర్ణయం తీసుకోరని, దానికి న్యాయ సలహా కావాలని, న్యాయ నిపుణులను సంప్రదించిన అనంతరం.. సరైన నిర్ణయం తీసుకుంటారని తెలియజేశారు.

...మిగతాది 2 లో




## పదవి కాంక్షతో అధికారులపై దాడులు

- మేము అధికారంలో ఉన్నాము కాబట్టి సహనాన్ని పాటిస్తున్నాం
- కావాలని ఇలాగే దాడులు చేస్తే ప్రతి దాడులు ఉంటాయి
- మా మీద కేస్ లు అయిన సరే మీ మీద దాడులు చేస్తాము మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నిప్పులు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 14:

పదేళ్ళ పాటు అధికారాన్ని అనుబవించిన బిఆర్ఎస్ నేతలకు పదవి లేక పోవడంతో ఏటు పాలు పోవడం లేదని, పదవి కాంక్షతో ప్రబుత్వం పై అధికారులపై దాడులకుపాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు.. మీరు కావాలని ఇలాగే దాడులు చేస్తే ప్రతి దాడులు ఉంటాయి.. మా కార్యకర్తలు సీఎం కు మంత్రులకు అండగా ఉంటాము. ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాము కాబట్టి పోలీస్ లకు వదిలి వేసాము..మళ్ళీ రిపీట్ అయితే ప్రతి దాడులు ఉంటాయి.. మా మీద కేస్ లు అయిన మీ మీద దాడులు చేస్తాము. రేవంత్ రెడ్డి మీద కుట్రలు చేస్తే తిప్పి కొడతాము. మీ వ్యూహాలకు ప్రతి వ్యూహాలు చేస్తాము. ప్రతిపక్ష నాయకుడు గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు పోలీస్ నిర్బంధం లో మీ ప్రగతి భవన్ గేట్ ను నేను రేవంత్ రెడ్డి, తన్నాము...ఇప్పుడు మేము అధికారం లో

...మిగతాది 2 లో

## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

### స్మితా సబర్వాల్‌కు రేవంత్ రెడ్డి ప్రమోషన్



జయభేరి, హైదరాబాద్ :

పరిపాలనపై పట్టు సాధిస్తున్న క్రమంలో తెలంగాణలో అధికారుల బదిలీలు అనూహ్యంగా జరుగుతున్నాయి. వారాల వ్యవధిలోనే అధికారుల బదిలీలు జరుగుతుండడంతో పరిపాలన అస్తవ్యస్తంగా సాగుతోంది. తాజాగా మరోసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ బదిలీల్లో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు పదోన్నతి లభించడం గమనార్హం. ఈ బదిలీల్లో జీహెచ్ఎంసీ తాత్కాలిక కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఇలంబర్తి

...మిగతాది 2 లో

## అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ హిందూ మహిళ

జయభేరి, న్యూ డిల్లీ, నవంబర్ 14:

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన సంచలన నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఇప్పటికే ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామికి తన కేబినెట్‌లో చోటు కల్పించారు. తాజాగా హిందూ ఎంపీ తులసీ గబ్బార్డ్‌ని అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా నియమించారు. తులసీ గబ్బార్డ్ గర్వించదగ్గ రిపబ్లికన్ అంటూ అభివర్ణించారు.

...మిగతాది 2 లో



## సమానత్వం నినాదమేనా..?

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## శాశ్వతం చేయడమే నా సంకల్పం

పెంచాం. గ్రీన్ చానెల్ ద్వారా నిధులు మంజూరు చేయాలని ఆదేశాలిచ్చాం. బడులు తెరిచిన రోజునే పుస్తకాలు, యూనిఫామ్స్ అందించాం. 20 వేల మంది టీచర్లకు పదోన్నతులు, ఎలాంటి వివాదాలకు తావులేకుండా 35 వేల మంది టీచర్ల బదిలీలు, డీఎస్సీ ద్వారా 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాటు విద్యా కమిషన్ ను ఏర్పాటు చేశాం. గడిచిన దశాబ్దకాలంలో నిర్వీర్యమైన యూనివర్సిటీలకు పూర్వ వైభవం తేవాలన్న లక్ష్యంతో 10 వర్సిటీలకు వీసీలను నియమించడమే కాకుండా త్వరలోనే టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయబోతున్నాం. కులగణన వల్ల సంక్షేమ కార్యక్రమాలు నిలిపివేస్తారంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి. ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించాలి. కలెక్టర్లు వారంలో రెండు రోజులు ప్రభుత్వ బడులను పర్యవేక్షించాలి. సమాజం వ్యసనాల వైపు వేగంగా పరుగెత్తుతోంది. చదువుకునే విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలు అవుతున్న పరిస్థితి. వ్యసనాలకు బానిసలం కాబోమని విద్యార్థులంతా నాకు మాట ఇవ్వండి. సమాజంలో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరతామని చెప్పండి. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. ఈ ప్రయత్నంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా, ముళ్ల కంచెను తొలగించి బంగారు బాట వేసే బాధ్యత తీసుకుంటా. యువతరాన్ని ప్రోత్సహించాలి. శాసనసభకు పోటీ చేయడానికి గరిష్ట వయో పరిమితిని 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ వచ్చే అసెంబ్లీలో తీర్మానం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ని కోరుతున్నా. గతంలో ఏ ముఖ్యమంత్రి మీతో నడిచి మీతో చేయి కలుపలేదు. మీతో బాలల దినోత్సవం నిర్వహించుకోవడం ఎంతో సంతోషానిచ్చింది.

## గవర్నర్ సరైన.. నిర్ణయం

కొంత జాప్యం జరిగినంత మాత్రన బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరంపై విచారణ చేయాలని తామే డిమాండ్ చేశామని, రేవంత్ రెడ్డి ఎప్పుడూ విచారణ కోరలేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాభివృద్ది వదిలేసి స్వంత ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని చెప్పడం అవివేకం అని, సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా లీగల్ ఒపీనియన్ ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. అమృత్ స్కీమ్ లో జరిగిన అవినీతిపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ తామే కోర్టుకు వెళ్లామని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుతో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదని దుయ్యబట్టారు. వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బీజేపీకి కేసీఆర్, కేటీఆర్ సర్టిఫికెట్ అక్కర్లేదన్నారు. ప్రధాన మంత్రి రాష్ట్రానికి వస్తే స్వాగతం పలకలేని మొఖాలు ఇవాళ మేమేం చేయాలో చెప్పనక్కర్లేదన్నారు. ప్రజలతో తప్ప ఏ పార్టీతో బీజేపీ ములాఖత్ అవ్వలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరు ఎవరికి మిత్రులో మీడియానే పరిశోధన చేసి చెప్పాలన్నారు.

**మినరల్స్ టు మైల్ స్టోన్:**

ఈ ఏడాది మైనింగ్ శాఖ 'మినరలస్ టు మైల్ స్టోన్' అనే లక్ష్యంతో పని చేయబోతున్నదని కిషన్ రెడ్డి చెప్పారు. బొగ్గు వెలికితీత కార్మికుల రక్షణే మా తొలి ప్రాధాన్యం అని, కార్మికుల సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించామన్నారు. కోల్ ఇండియా ఏర్పాటై 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సంవత్సరం పాటు కోల్ ఇండియా 50 ఏళ్ల ఉత్సవాలను నిర్వహించబోతున్నట్లు చెప్పారు. 2025 అక్టోబర్ వరకు కోల్ ఇండియా సెలబ్రెషన్స్ ఉంటాయన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సాంకేతికను ఉపయోగించేలా చర్యలు తీసుకుంటామని, పర్యావరణహితంగా మైన్ క్లోజర్ కార్యకలాపాలు చేస్తామన్నారు. 95 శాతం రాగిని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, రాగి ఉత్పత్తిలో స్వావలంభన సాధించాలని ప్రధాని ఆదేశించారన్నారు. రానున్న రెండు, మూడు నెలల్లో ఆఫ్‌షోర్ మినరల్ బ్లాక్‌ల వేలాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోందని, మొదటి దశలో దాదాపు 10 గనులను వేలం వేయనున్నట్లు చెప్పారు.

## అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ హిందూ మహిళ

తులసీ గబ్బార్డ్‌కు రెండు పార్టీల్లోనూ మద్దతు లభిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఆమె మనల్ని గర్వపడేలా చేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తులసి గబ్బార్డ్ ఇంతకు ముందు డెమోక్రటిక్ పార్టీలో కొనసాగారు. ఆ తర్వాత రిపబ్లికన్ పార్టీలో భాగస్వాములయ్యారు.

**తులసీ గబ్బార్డ్ ఎవరు ?**

తులసి గబ్బర్డ్ దాదాపు రెండు దశాబ్దాలు యూఎస్ ఆర్మీ అయిన నేషనల్ గార్డ్‌లో సేవలందించారు. ఇరాక్, కువైట్‌లోనూ పని చేశారు. అయితే, ఆమెకు నిఘా విభాగంలో పనిచేసిన అనుభవం లేదు. ఆమె హోంల్యాండ్ సెక్యూరిటీ కమిటీలో పనిచేశారు. తులసి గబ్బార్డ్ 2013 నుంచి 2021 వరకు హవాయి పార్లమెంటు సభ్యురాలు. ఆమెకు భారత్‌తో ఎలాంటి సంబంధాలు లేవు. కానీ, ఆమె తల్లి హిందూ మతాన్ని స్వీకరించారు. దాంతో ఆమె తన పిల్లలకు హిందూ పేర్లు పెట్టారు. తులసి గబ్బర్డ్ సైతం హిందూ మతాన్ని విశ్వసిస్తారు. ఆమె పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేసే సమయంలో భగవద్గీతపై చేయి వేసి ప్రమాణం చేశారు. 2020 సంవత్సరంలో తులసి గబ్బర్డ్ డెమోక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష పదవికి తన అభ్యర్థిత్వాన్ని సమర్పించారు. అయితే, మద్దతు లభించకపోవడంతో అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది.డోనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య డిబేట్ జరిగిన సమయంలో ట్రంప్‌ని సిద్ధం చేసింది తులసీ గబ్బార్డ్. 2020లో డెమోక్రటిక్ పార్టీ తరపున అధ్యక్ష పదవికి తులసి గబ్బర్డ్ తన అభ్యర్థిత్వాన్ని సమర్పించిన సమయంలో.. ఆ సమయంలో కమలా హారిస్ సైతం రేసులో నిలిచారు. తులసి గబ్బార్డ్, కమలా హారిస్ మధ్య పార్టీలో అంతర్గత చర్చ జరిగింది. ఇందులో తులసీ పేరు ప్రధానంగా వినిపించింది. గత ఎన్నికల్లో ట్రంప్, కమలా హారిస్ మధ్య డిబేట్ జరిగిన సమయంలో ట్రంప్‌ను సిద్ధం చేసిన వ్యక్తుల్లో తులసి గబ్బార్డ్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఎన్నికల తర్వాత తులసికి కీలక పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ట్రంప్ ఆమెను యూఎస్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌గా నియమించారు.

## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

పూర్తిస్థాయి కలెక్టర్‌గా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల్లో స్మితా సబర్వాల్ తో పాటు అనితా రామచంద్రన్, ఇలంబర్తి వంటి అధికారులు ఉన్నారు. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా స్మితను. మహిళా, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్‌ను బదిలీ చేశారు. జీ హెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించగా. దేవాదాయ శాఖ కమిషనర్‌గా శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి కృష్ణ భాస్కర్‌ను నియమించింది. ఆరోగ్య శ్రీ ట్రస్టు సీఈఓగా శివశంకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్ కృష్ణ ఆదిత్యను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**స్మితకు ప్రాధాన్యం**

నాటి సీఎం కేసీఆర్ హయాంలో కీలక అధికారిణిగా వ్యవహరించిన స్మితా సబర్వాల్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొంత కక్షపూరితంగా వ్యవహరించింది. ఉద్దేశపూర్వకంగా బదిలీల్లో అప్రాధాన్య పదవి ఇచ్చారు. ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా స్మితను బదిలీ చేసినా ఆమె ఎలాంటి అసంతృప్తి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. అయితే స్మిత కన్నా తక్కువ క్యాడర్ కలిగిన ఆమ్రపాలి కాటాకు అమిత ప్రాధాన్యం ఇచ్చారు. ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా బదిలీ చేయగా.. ఇటీవల జరిగిన అనూహ్య పరిణామాలతో ఆమె ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ అయ్యారు. స్మిత పనితీనం., ఆమె విలువ గుర్తించిన ప్రభుత్వం తాజాగా యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా స్మితను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది.

# సమానత్వం నినాదమేనా..?

**స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ మన దేశంలో మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం లేదు. ఆకాశంలో సగం అంటూ పేరున్న మహిళలు ఇప్పటికీ అధికారానికి దూరంగా ఉంటున్నారు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య పాలనలో, ఒక మహిళా ప్రధానమంత్రి, ఒక మహిళా అధ్యక్షురాలు మాత్రమే అధికారం చేపట్టగా, మిగిలిన వారందరూ పురుషులే. దేశవ్యాప్తంగా మహిళల అభివృద్ధికి, లింగ సమానత్వానికి మధ్య అంతరం రోజురోజుకూ పెరుగుతోంది. కొంతమంది మేధావులు స్త్రీలు, పురుషులు సమానమని, కానీ పురుషులు కొంచెం ఎక్కువ సమానమని చెబుతారు. ఫలితంగా మహిళల అభివృద్ధి, సమానత్వం అనేవి కేవలం మాటలుగానే మిగిలిపోతున్నాయి. సంప్రదాయాల పేరుతో నేటి స్త్రీలను పురుషుల అణిచివేతకు గురిచేస్తూనే ఉన్నారు. అయితే, రాజ్యాంగం స్త్రీలను, పురుషులను సమానంగా గుర్తించి గౌరవిస్తుంది.**



ఆర్టికల్ 15(3) ప్రకారం రాష్ట్రం మహిళల అభివృద్ధి, అభ్యున్నతి కోసం ప్రత్యేక చట్టాలు చేయవచ్చు. ఆర్టికల్ 39(బి) ప్రకారం సమాన వేతనాలు చెల్లించాలి. ఆర్టికల్ 39(ఎ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన జీవనోపాధి కల్పించాలి. ఆర్టికల్ 15A(E) ప్రకారం ప్రతి పౌరుడు మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కృషిచేయాలి. అయితే దేశంలోని ప్రతి అంశంలోనూ రాజకీయ జోక్యం వల్ల వారి అభివృద్ధి కుంటుపడుతోంది. కాలంతో పాటు సమాజం, ఆలోచనలు రెండూ మారుతున్నాయి. కానీ, మహిళల విషయంలో మాత్రం ఇది భూమిపై కనిపించదు. ఇది ఆధునిక యుగం.. ఈ యుగంలో మనిషి సైన్స్ ద్వారా రోజుకో కొత్త అవిష్కరణలకు జీవం పోస్తున్నాడు. కానీ, స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులు కల్పించే విషయంలో సమాజం శతాబ్దాల వెనక్కి వెళుతుంది. ప్రపంచబ్యాంకు నివేదిక కూడా అదే నమ్ముతుంది. ప్రపంచ బ్యాంకు 2023లో ప్రచురించిన నివేదిక ప్రకారం ప్రపంచంలోని 14 దేశాల్లో మాత్రమే మహిళలకు వ్యాపారం, చట్టంలో సమాన హక్కులు ఉన్నాయి. ఈ దేశాలు బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, ఐస్లాండ్, ఐర్లాండ్, లాట్వియా, లక్సెంబర్గ్, పోర్చుగల్, స్పెయిన్, స్వీడన్, జర్మనీ , నెదర్లాండ్స్. చట్టపరమైన వ్యాపార దృక్కోణంలో పురుషులు, మహిళలకు పూర్తి సమాన హక్కులను అందించే 14 దేశాలు ఇవి.2023లో తొలిసారిగా 100 పాయింట్లు సాధించిన వారి జాబితాలో జర్మనీ, నెదర్లాండ్‌లు చేర్చబడ్డాయి. అంటే ఈ రెండు దేశాలు స్త్రీ, పురుషుల హక్కులను అనేక విషయాల్లో సమానంగా చేశాయి. అత్యంత పేదరికాన్ని అంతం చేయడం, భాగస్వామ్య శ్రేయస్సును పెంచడం అనే ప్రపంచ బ్యాంక్ లక్ష్యాలకు లింగ సమానత్వం ప్రధానమైనది. ఎక్కువ లింగ సమానత్వం, మహిళల ఆర్థిక సాధికారత యొక్క మొత్తం ఎజెండా కూడా స్మార్ట్ ఎకనామిక్స్ అని విశ్వసిస్తున్నారు ఎందుకంటే ఇది ఉత్పాదకతను పెంచుతుంది తర్వాతి తరం సామాజిక అభివృద్ధి కోసం అవకాశాలు సహా ఇతర అభివృద్ధి ఫలితాలను మెరుగుపరుస్తుంది. అమ్మాయిలు, మహిళలు అబ్బాయిలు పురుషులకు సమానమైన హక్కులు అవకాశాలు లేకపోతే ఏ సమాజం, దేశం లేదా ఆర్థిక వ్యవస్థ తన పూర్తి సామర్థ్యాన్ని సాధించలేవని రుజువైంది. మహిళల ఆర్థిక సాధికారత సాధించడం చాలా పెద్ద పని. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం గత దశాబ్దాలుగా మహమ్మారికి ముందు 50% కంటే తక్కువగా ఉంది. టర్కీలో, గత కొన్ని దశాబ్దాలుగా స్త్రీల శ్రామిక శక్తి భాగస్వామ్యం పురుషుల కంటే కనీసం 2:1 కారకంతో స్థిరంగా వె



నుకబడి ఉంది. కరోనా మహమ్మారి దానిని మరింత దిగజార్చింది: 66% మంది పురుషులతో పోలిస్తే, కేవలం 29% మంది మహిళలు కార్మిక శక్తిలో పాల్గొంటున్నారు. కానీ మహిళల ఆర్థిక భాగస్వామ్యం వల్ల కలిగే ప్రయోజనాలు అపారమైనవి. జీతంతో కూడిన ఉద్యోగాలలో పని చేయడం సమాన వేతనాలు పొందడం ద్వారా మహిళలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సమాన భాగాన్ని కలిగి ఉంటే ప్రపంచ సంపద గణనీయంగా పెరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా లింగ సమానత్వం మరియు మహిళల ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం మా పనికి ఎల్లప్పుడూ ప్రధానమైనది మరియు కొనసాగుతుంది, కానీ ముఖ్యంగా మహమ్మారి ప్రభావం నుండి కోలుకోవడానికి మేము కృషి చేస్తున్నప్పుడు. ప్రపంచ బ్యాంక్ గ్రూప్ యొక్క పని లింగ సమానత్వంపై ఒక వ్యూహంతో మార్గనిర్దేశం చేయబడింది, ఇది విద్య ఆరోగ్యంలో లింగ అంతరాలను మూసివేయడం, మరింత మెరుగైన ఉద్యోగాలకు అడ్డంకులను తొలగించడం మరియు మహిళల యాజమాన్యం భూమిపై నియంత్రణకు అడ్డంకులను తొలగించడం వంటి అనేక కీలక రంగాలపై దృష్టి సారించింది. , హౌసింగ్, బ్యాంక్ ఖాతాలు.ఉదాహరణకు, తల్లిదండ్రుల సెలవు హక్కు సమానంగా చేయబడింది. ఇది కాకుండా, పురుషులు, స్త్రీలను సమానంగా ఉంచే అనేక హక్కులు ఉన్నాయి.వెస్ట్ బ్యాంక్, గాజా ఈ జాబితాలో అట్టడుగున ఉన్నాయి. ఇక్కడ మహిళలకు వాణిజ్యపరమైన, చట్టపరమైన హక్కులు దాదాపు లేవు. దీని తరువాత యెమెన్, సూడాన్ , ఖతార్ ఉన్నాయి. ఈ దేశాల్లో కూడా మహిళలకు వృత్తిపరమైన, చట్టపరమైన హక్కులు చాలా తక్కువ. 2019 జాబితాలో సౌదీ అరేబియా అట్టడుగున ఉంది. కానీ, ఇటీవల అక్కడ అమలులోకి వచ్చిన కొత్త చట్టాల తర్వాత సౌదీ అరేబియా స్కోరు మెరుగుపడి 71.3 శాతంతో 136వ స్థానంలో ఉంది.

**2023లో తొలిసారిగా 100 పాయింట్లు సాధించిన వారి జాబితాలో జర్మనీ, నెదర్లాండ్‌లు చేర్చబడ్డాయి. అంటే ఈ రెండు దేశాలు స్త్రీ, పురుషుల హక్కులను అనేక విషయాల్లో సమానంగా చేశాయి. అత్యంత పేదరికాన్ని అంతం చేయడం, భాగస్వామ్య శ్రేయస్సును పెంచడం అనే ప్రపంచ బ్యాంక్ లక్ష్యాలకు లింగ సమానత్వం ప్రధానమైనది. ఎక్కువ లింగ సమానత్వం, మహిళల ఆర్థిక సాధికారత యొక్క మొత్తం ఎజెండా కూడా స్మార్ట్ ఎకనామిక్స్ అని విశ్వసిస్తున్నారు ఎందుకంటే ఇది ఉత్పాదకతను పెంచుతుంది తర్వాతి తరం సామాజిక అభివృద్ధి కోసం అవకాశాలు సహా ఇతర అభివృద్ధి ఫలితాలను మెరుగుపరుస్తుంది. అమ్మాయిలు, మహిళలు అబ్బాయిలు పురుషులకు సమానమైన హక్కులు అవకాశాలు లేకపోతే ఏ సమాజం, దేశం లేదా ఆర్థిక వ్యవస్థ తన పూర్తి సామర్థ్యాన్ని సాధించలేవని రుజువైంది. మహిళల ఆర్థిక సాధికారత సాధించడం చాలా పెద్ద పని. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం గత దశాబ్దాలుగా మహమ్మారికి ముందు 50% కంటే తక్కువగా ఉంది. టర్కీలో, గత కొన్ని దశాబ్దాలుగా స్త్రీల శ్రామిక శక్తి భాగస్వామ్యం పురుషుల కంటే కనీసం 2:1 కారకంతో స్థిరంగా వెనుకబడి ఉంది.**

## ఢిల్లీకి చంద్రబాబు

చర్చించే అవకాశాలు ఉన్నాయి. మహారాష్ట్రలోప్రచారం చేసే అవకాశం ఆ తర్వాత శని, ఆదివారాల్లో చంద్రబాబు మహారాష్ట ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. మహారాష్ట్రలో ఉమ్మడి బహిరంగ సబను ఎన్డీఏ పార్టీలు నిర్వహించే అవకాశం ఉంది. ముంబైతో పాటు మహారాష్ట్రలో దాదాపుగా కోటి ముంది తెలుగు మూలాలున్న వారు ఉంటారని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు నేతలు కూడా విస్తృతంగా పర్యటిస్తున్నారు. మహారాష్ట్రంలో గెలుపును ఎన్డీఏ కూటమి ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం విషయంలో ఏ చిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. చంద్రబాబు ఇతర మిత్ర పక్ష పార్టీలకు ప్రచారం చేసేందుకు ఇతర రాష్ట్రాలకు తరచూ వెళ్తూంటారు. గతంలో ఉత్తరాదిన ..కర్ణాటకలో దేవేగౌడ పార్టీ తరపున కూడా ప్రచారం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి తరపున చంద్రబాబు ప్రచారం చేస్తే.. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇద్దరూ వేరే రాష్ట్రంలో పరస్పరం వ్యతిరేక పార్టీలకు ప్రచారం చేసినట్లవుతుంది.

## పదవి కాంక్షతో దాడులు

ఉన్నాము కాబట్టి ఇప్పుడు మమ్ములను రెచ్చగొట్టకండి అని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్, హరీష్ రావు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనినీ వక్రీకరించి బిఆర్ఎస్ సోషల్ మీడియా చూపిస్తుందని గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటిదో జనాలకు అందరికీ తెలుసు.. గత కాంగ్రెస్ ప్రభుత్వాలను జనాలు చూశారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంనీ కూడా జనాలు చూస్తున్నారు...పాలన బాగుందని అందరూ అంటున్నారు.. ప్రభుత్వంకి రేవంత్ రెడ్డి నష్టం చేయడం లేదు.మా కాంగ్రెస్ ప్రభుత్వం మీద, రేవంత్ రెడ్డి మీద బురద చల్లుతున్నారు.ప్రభుత్వం మీదఅబద్దాలను నిరంతరం ప్రచారం చేస్తున్నారని అన్నారు. మీరు మీ పాలన(కేటీఅర్) లో పోలీస్ లతో కొట్టించి మల్లన్న సాగర్ కోసం భూములను గుంజుకోలేదా.. అని ప్రశ్నించారు.రాష్ట్రానికి కంపెనీలు రాకుండా బిఆర్ఎస్ వాళ్ళు అడ్డు పడుతున్నారు.. మా ప్రభుత్వం బలవంతంగా భూములు గుంజు కోవడం లేదు. మల్లన్న సాగర్ లో మీరు లాఠీ ఛార్జ్ చేసినట్టు మేము చేయించడం లేదు కదా అని అన్నారు.రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి రేవంత్ రెడ్డి, శ్రీదర్ బాబు ఇద్దరు తీవ్ర కృషి చేస్తున్నారు.మల్లన్న సాగర్ లో రైతుల మీద మీరు దాడి చేసిన ఫోటో లను ఈ సందర్భంగా మీడియా కు చూపించారు.మేము లగుచర్లలో ఎక్కడైనా రైతుల మీద దాడులు చేశామా అని ప్రశ్నించారు.. వేములఘాట్ దగ్గర రైతులను కొట్టించింది మీరు కాదా.. భూములు ఇవ్వకపోతే మీ సంగతి చూస్తామని మాజీ మంత్రి దయాకర్ రావు గతంలో రైతులను బెదిరించారు. లగుచర్ల లో మేము దాడులు చేశామా చెప్పండి.. ఉంటే ఫోటో లు చూపించండి బిఆర్ఎస్. నేతలు కలెక్టర్ మీద దాడి చేశారు. మీ పాలన కు మా పాలనకు ఉన్న తేడా గమనించండి రైతులారా.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం రైతులను కొట్టి రైతులకు బేడీలు వేసింది మీరు కాదా కేటీఆర్. బిఆర్ఎస్ వాళ్ళు పదేండ్లు అధికారం లో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు రాజా బొగ్యాల ఆకలి తీరలేదు. పదేండ్లు తెలంగాణ ప్రజలకు నరకం చూపించారు. గతంలో ప్రగతి భవన్ఇందిరా పార్కు ఇలా ఎక్కడికి రైతులు వచ్చిన వారి నడ్డి విరగ కొట్టారు.. అప్పుడు పోలీస్ వాళ్ళతో రైతులను కొట్టించారు.. ఇప్పుడు అధికారులను బిఆర్ఎస్ కార్యకర్తలతో కొట్టిస్తున్నారు.

మా పది నెలల పాలనలో ఒక్క రైతు ను అయిన కొట్టామా. భూములను గుంజుకోవడం మా పాలసి కాదు.గ్రామ సభలు పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉందా... మల్లన్న సాగర్ భూముల విషయం లో గ్రామ సభలు పెట్టరా. మేము గ్రామ సభలు పెడుతున్నాము కదా. కెసిఆర్ కుటుంభం చేసిన కుట్రలు మా ప్రభుత్వం తో కాదు..గతంలో యూనివర్సిటీలో పోలీస్ వాళ్ళు జొరబడి విద్యార్థులను కొట్టారు. లగు చర్ల లో కలెక్టర్ మీద దాడి చేసి కేటీఆర్ అడ్డంగా దొరికిపోయారు. బిఆర్ఎస్ వాళ్ళు అధికారం పోయే సరికి రాబందుల లాగా ప్రజల పై పడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత ఆయనను దించాలని బీజేపీ తో మీరు కుట్రలు చేయలేదా.. జనాలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తుంటే మా పై కుట్రలు చేస్తున్నారు.. రైతుల కి రుణమాఫీ చేయడం కుట్ర నా.. కాంగ్రెస్ ప్రభుత్వం లో హైదారాబాద్ నగరం అభివృద్ధి చెందడం మీకు ఇష్టం లేదా కేటీఆర్. వెనుకబడిన ప్రాంతంలో పరిశ్రమలు పెడితే తప్పా.ప్లానింగ్ ప్రకారం కలెక్టర్ మీద దాడి చేశారు. కొడంగల్ లో రైతులను బయటికి రాకుండా మేము అడ్డుకోలేదు కదా.ప్రభుత్వం ను ఫెయిల్ చేయాలని హరీష్ రావు, కేటీఆర్ కుట్రలు చేస్తున్నారు..మేము ఇచ్చిన హామీలు ఒకొక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నాము.. బిఆర్ఎస్ దొంగల ముఠా సోషల్ మీడియా మా ప్రభుత్వం ను బధనం చేస్తున్నారన్నారు. మా సోషల్ మీడియా కొంచెం స్లో ఉంది.మేము చేసిన పనులను చెప్పుకోలేక పోతున్నాము. వాళ్ళు చారనా పని చేసి రూపాయి ప్రచారం చేశారు..మేము రూపాయి పని చేసిన ప్రచారం చేసుకోలేక పోతున్నాము.. ఏదో ఒకటి అనాలని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను అంటున్నారు.. ఒక్క ఫ్యాక్టరి కోసం ఇంత చేస్తారా.. 20 ఎకరాలు రేవంత్ రెడ్డికి దొరకవ.. ఎవరికో చెపితే 50 ఎకరాలు ఎవరు ఇవ్వారా.. కెసిఆర్ చేసిన అప్పులు చూస్తే మాకు నిద్ర పట్టడం లేదు. కేటీఆర్ నాజూకు లీడర్...రేవంత్ రెడ్డి చేస్తున్న పొలిటికల్ అటాకింగ్ కు తట్టుకోలేక పోతున్నారు.. కేటీఆర్ డిప్రెషన్ లో ఉన్నారు. పారిశ్రామిక వేత్తలు తొందరగా రావడానికి ఎయిర్ పోర్ట్ దగ్గర ఫార్మ సిటి పెడుతున్నారు.. హరీష్ రావు, కేటీఆర, కిషన్ రెడ్డి, రామ్ చందర్ రావు, సీఎం రేవంత్ రెడ్డి,పొన్నంప్రభాకర్, శ్రీదర్ బాబు అందరం కలిసి బస్ లో ఎక్కుదాము.. బస్ ప్రయాణం ఎలా ఉందని మహిళలను అడుగుదాం మేము మాట్లాడము.. మహిళల ఆన్సర్ వినండి. లక్ష రుణమాఫీ అయిన రైతుల దగ్గరికి రండి వాళ్ళు చెపుతారు.. టీవీలలో వద్దు లబ్ధిదారుల దగ్గరికి వెళదాము..మా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జనాల దగ్గరికి వచ్చి తెలుసుకునే దమ్ము ఉందా రండి చర్చకు. మీరు చాలెంజ్ కు రండి అంటే చెప్పండి ఆడవాళ్ళ బస్ తో కేటీఆర్ ఇంటికి వస్తాము.మీరు రెడీ నాప్లాన్ ప్రకారం కలెక్టర్ ను వాళ్ల దగ్గరికి తీసుకుని వెళ్లారు..డ్రైవర్ చాక చక్యంతో కలెక్టర్ బయట పడ్డాడు లేకపోతే కలెక్టర్ ప్రాణం పోయేది. రైతులకు మేము నష్టం చేస్తే పోలీస్ బెటాలియన్ లను కొడంగల్ లో దించే వాళ్ళము.గత ప్రభుత్వంలో జనాలు ఎప్పుడైనా సెక్రటేరియట్ కు వెళ్ళారా...మంత్రులను కలిసారా.. పాలనలో గాంధీ భవన్ లో, సెక్రటేరియట్ లో ఎప్పటికీ మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సెక్రటేరియట్ లో సీఎం ఎప్పటికీ అందుబాటులో ఉంటున్నారు. పోయిన ప్రభుత్వం లో సీఎం సెక్రటేరియట్ కు రాలేదు ఎవరిని కలవలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నీ అడ్డుకోవడం కోసం హరీష్ రావు, కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారు.. రాహుల్ గాంధీ, ఖర్గే ఇచ్చిన అన్ని హామీలు త్వరలోనే అమలు చేస్తాము.. ఇప్పటికే చాలా హామీలు అమలు చేశాము.మేము ప్రజా స్వామ్య యుతంగా ఉన్నాము..

మీరు చంపిన స్వేచ్ఛ ను మేము చంపడం లేదు.. మేము స్వేచ్ఛను బతికించాము.. మీరు కావాలని ఇలాగే దాడులు చేస్తే ప్రతి దాడులు ఉంటాయి..మా కార్యకర్తలు సీఎం కు మంత్రులకు అండగా ఉంటాము. ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాము కాబట్టి పోలీస్ లకు వదిలి వేసాము.. మళ్ళీ రిపీట్ అయితే ప్రతి దాడులు ఉంటాయి.. మా మీద కేస్ లు అయిన మీ మీద దాడులు చేస్తాము. రేవంత్ రెడ్డి మీద కుట్రలు చేస్తే తిప్పి కొడతాము. మీ వ్యూహాలకు ప్రతి వ్యూహాలు చేస్తాము .ప్రతిపక్ష నాయకుడు గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు పోలీస్ నిర్బంధం లో మీ ప్రగతి భవన్ గేట్ ను నేను రేవంత్ రెడ్డి, తన్నాము... ఇప్పుడు మేము అధికారం లో ఉన్నాము కాబట్టి ఇప్పుడు మమ్ములను గెలకకండి.. ఈ సక్మావేశం లో పిసిసి మీడియా ఇంచర్గే సమ రాం మోహన్ రెడ్డి, ఏఐసిసి కోర్దినేటర్ శత్రు రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై BRS నాయకుల దాడులు..
# నాయకులా రౌడీలా..?

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముందే మహిళలపై BRS నాయకుల దాడి.. వీడియో తీస్తున్న వారిపై బూతులు కక్కుతూ దాడి
- 18 ఫీట్ల రోడ్డు సరిపోదు.. 30 ఫీట్ల రోడ్డు వేయండని MLA మర్రి రాజశేఖర్ ముందు ప్రజల డిమాండ్..
- దాడిపై ఆగ్రహంతో ప్రజలు ఆందోళనకు దిగడంతో ముఖం చాటేసి వెల్లిపోయిన ఎమ్మెల్యే..

**జయభేరి, మేడ్చల్ :**




మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధికి చెందిన కౌకూర్, భరత్ నగర్ లో వున్న ప్రధాన దారినిపై 18 ఫీట్ల రోడ్డు వేసేందుకు BRS MLA మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసేందుకు వచ్చారు.. దీంతో అక్కడకు చేరుకున్న స్థానిక ప్రజలు భరత్ నగర్ కి ఇదే కావడంతో 18 ఫీట్ల రోడ్డు సరిపోదు.. 30 ఫీట్ల రోడ్డు వేయాలని MLA మర్రి రాజశేఖర్ ను డిమాండ్ చేసారు.. గతంలో మైనంపల్లి హనుమంత్ రావు MLA గా వున్నప్పుడే 18 ఫీట్ల రోడ్డు మంజూరు చేయగా 30 ఫీట్ల రోడ్డు వేయమని కోరడం జరిగిందని.. ఇపుడు మళ్ళీ అదే తంతుగా 18 ఫీట్ల రోడ్డు వేస్తామనడం సరైన నిర్ణయం కాదని ప్రశ్నిస్తూ MLA మర్రి రాజశేఖర్ రెడ్డితో ప్రజలు బలంగా డిమాండ్ చేసారు.
దీంతో ఊగుపోయిన మర్రి రాజశేఖర్ తో వున్న BRS నాయకులు ఓ మహిళలను తోసేస్తూ దాడికి దిగారు.. మీ కార్యకర్తలు ప్రజలపై దాడి చేస్తుంటే చూస్తూ నిలబడతావా అంటూ MLA ను ప్రజలు ఆందోళన చేస్తూ నిలదీసారు..
ఈ ఆందోళనను వీడియో తీస్తున్న స్థానికులపై మరోసారి BRS నాయకులు బూతులు కక్కుతూ దాడి చేసి ఫోన్ లాక్కునే ప్రయత్నం చేసారు.. దీంతో అభివృద్ధి కోసం ప్రశ్నించిన మాపై MLA మర్రి రాజశేఖర్ రెడ్డి తమ పార్టీ గూండాలతో దాడులు చేయించడం సరికాదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## నీ కుటుంబం కోసం ప్రజల ఆస్తులను గుంజుకుంటావా

- బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 14 :**

అన్నదమ్ములకు అల్లుడుకి పని కల్పించడానికి ప్రజల ఆస్తులు గుంజుకోవద్దని టిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. గజ్వేల్ లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లగచర్ల ఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి గతంలో మల్లన్న సాగర్ నిర్మాణంలో భాగమైన ఏటిగడ్డ కిష్టాపూర్ లో రెండు రోజుల నిరాహార దీక్ష చేసినా కేసీఆర్ ప్రభుత్వం పోలీసులను పెట్టి రేవంత్ రెడ్డిని అరెస్టు చేయలేదన్నారు. అంతేకాకుండా రెండు రోజుల దీక్షకు అనుమతుని కూడా ఇచ్చిందన్న సంగతి మర్చిపోయి మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై ప్రజలు ప్రజాప్రతినిధులకు పోరాడే హక్కు ఉందన్నారు. రైతులను ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఏ నాయకులైనా ప్రభుత్వాన్ని నిలదీసే స్వేచ్ఛ రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కును కల్పించారని అది రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని అన్నారు. ఆరోజు రేవంత్ రెడ్డి 80% ప్రజల ఆమోదం ఉంటేనే భూ సేకరణ చేయాలని చెప్పిన మాటలు ఇప్పుడు మర్చిపోయారని వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు గాని ఆరు గ్యారెంటీలు ఆరో హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి రోజుకో డైవర్షన్ రాజకీయాలతో రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కేటీఆర్ గారి ఆధ్వర్యంలో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం రైతులను ఒప్పించి మెప్పించి రైతుల ఆమోదం తీసుకొని దాదాపు 20వేల ఎకరాల భూసేకరణను చేయడం జరిగిందని, అక్కడ నిర్మించవలసిన ఫార్మాసిటీని తన కుటుంబం స్వలాభం కోసం డబ్బులు దండుకోవడానికి రైతులపై, ప్రతిపక్ష నేతలపై అక్రమంగా కేసులు పెట్టి అర్ధరాత్రి రైతులను దౌర్జన్యంగా అరెస్టు చేయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. పచ్చని పొలాలలో రేవంత్ రెడ్డి చిచ్చు పెడుతున్నారని వంటేరు మండిపడ్డారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి బిఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని అడుగున నిలదీస్తారని వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దౌర్జన్యంగా రైతులపై పెట్టిన కేసులను మరియు ప్రతిపక్ష పార్టీలపై పెట్టిన కేసులను వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోవాలని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## ఏపీ శాసనమండలి రేపటికి వాయిదా

**జయభేరి, అమరావతి:**

శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం నాడు .. మండలిలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాడివేడి చర్చ జరిగింది. . అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని తీవ్ర స్థాయిలో లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. గతంలో సంఖ్యాబలం తక్కువ ఉన్నా.. చంద్రబాబు సభకు వచ్చారు. నా తల్లిని అవమానించిన తర్వాతనే.. చంద్రబాబు సభకు రాలేదని అన్నారు.

# రేషన్ షాప్ లో నిలువు దోపిడీ

- పక్కదారి పడుతున్న ప్రజా పథకం
- నిబంధనలకు నీళ్లు ఒదులుతున్న రేషన్ డీలర్లు
- పత్తా లేని సివిల్ సప్లై అధికారులు

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్ 14:**

ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే ముసుగులో ప్రభుత్వ సొమ్మును అప్పనంగా దోచేస్తున్నారు. రేషన్ దుకాణాల వద్ద రోజు ప్రజలకు పంపిణీ చేసే బియ్యం లో కొరత విధిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఒక కార్డు పై సుమారు 250 గ్రాములు కొరత విధిస్తున్నారు. పేద వారి





కడుపు కొడుతూ సొమ్ము చేసుకుంటున్న అడిగే వారే లేక రేషన్ డీలర్లు రెచ్చిపోతున్నారు. ఇక సివిల్ సప్లై అధికారుల తీరు సరాసరే వచ్చామ తమ పర్సెంటెజీలు తీసుకున్నామ వెళ్లిపోయామ అన్నట్టు వ్యవహరిస్తున్నారే తప్ప కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శామీర్ పేట్ మండలంలోని లాల్ గడి మాలక్పేట్ గ్రామ పరిధిలో ఉన్న రేషన్ షాప్ నిర్వాహకులు నిబంధనల ను పాతరెస్తూ కిరణ సమాన్లను విక్రయిస్తున్నారు. బియ్యం తీసుకున్న తరువాత చిల్లర లేదంటూ తమ వద్ద ఉన్న నాణ్యత లేని వస్తువులను తమకు అంటగడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అలాగే ఈ నిర్వాహకులు 250 గ్రాముల బియ్యాన్ని కొరత విధిస్తూ అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పండి అంటూ భూకయిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఇంత జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని రేషన్ షాప్ డీలర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


# కాంగ్రెస్ ఆరు హామీలు కాదు కాంగ్రెస్ వన్నీ స్కాములు

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 14 :**



గడిచిన పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందని ఈరోజు గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు గారి సహకారంతో మంజూరు అయిన cmrf చెక్కులను వారికి అందచేయడం జరిగింది.లబ్ధిదారులలో వడ్ల నరేష్ 26500,సిదోళ్ల లక్ష్మి 13500,చడా సంధ్య 34000, బుర్కి భాగ్య 13500 రూపాయల చెక్కులను వారికి అందచేశారు.తదనంతరం వారు మాట్లాడుతూ బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కి నిరసనలు చేస్తున్నారు అంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని అన్నారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయని వాపోయారు.నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. ప్రజలు నమ్మితే నట్టేట ముంచారని కరోనా సమయంలోనూ కేసీఆర్ గారు రైతు బంధు ఆపలేదు మంత్రుల, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతు బంధు ఇచ్చిందని గుర్తుచేశారు.ఇప్పుడు కరోనా లేదు ఎందుకు రైతు బంధు పడలేదు అధికారంలోకి వస్తే ఇస్తానన్న 15వేలు పడలేదు, కనీసం కేసీఆర్ ఇచ్చే పది వేలు పడలేదని రైతులను ఘోరంగా మోసం చేశారని అన్నారు.మహిళలకు 2500 అన్నడని బతుకమ్మ చీరెలకు 500 ఇస్తానీ ఎగ్గొట్టడని వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఇవ్వలేదని అన్నారు. ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తిచేస్తా అని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని గుర్తుచేశారు.పింఛన్లు, రుణమాఫీ, తులం బంగారం,విద్యార్థులకు జాబ్స్ ,మహిళలకు 2500 అన్నీ దగానే అని తెలిపారు. రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడ అని కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన ప్రజలలో చర్చలు నడుస్తున్నాయని రైతులు, యువత అందరికీ అర్థం అవుతుందని అన్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం కేసీఆర్ లేని లోటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అర్థం అవుతుందని రానున్న రోజుల్లో ఇంకా బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించి హామీలు నేరవేరేవరకు గట్టిగా పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, మాజీ ఎంపీటీసీ ఆనందం,నాయకులు కొత్తపల్లి రామగౌడ్, బాలయ్య, బుచ్చిరెడ్డి, సత్య గౌడ్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, అయ్యాలం, భిక్షపతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పేదింటి వధువుకు పుస్తేమట్టెలు అందజేత

- చట్లపల్లి మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్

**జయభేరి, జగదేవపూర్, నవంబర్ 14 :**

పేదింటి ఆడ బిడ్డ వివాహానికి ఉచితంగా పుస్తే మట్టేలు అందించి మానవత్వం చాటుకున్నారు. మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ గుప్త. జగదేవపూర్ మండలంలో చాట్లపల్లి గ్రామానికి చెందిన మాసూరి కనకయ్య కిష్టవ్వల కూతురు శ్యామల(అశ్విని) వివాహం గురువారం ఉండగా పెళ్లి ఫంక్షన్ హాల్ లోనే నరేష్ గుప్త సహకారంతో స్థానిక నాయకులు పుస్తే మట్టేలను అందించారు. కార్యక్రమంలో భూమల్ల పెంటయ్య, కొండయ్య, లింగం, రాజు, ఎల్లం, కనకయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సీఐ శ్రీనాథ్

- సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధింపు
- ప్రతీ వాహనదారుడు నిబంధనలు పాటించాలి: సీఐ శ్రీనాథ్



**జయభేరి, నవంబర్ 14:**

ప్రతీ ఒక్కరు రహదారి నిబంధనలు పాటింకాలని, మోటార్ వాహనాల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శామిర్ పేట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాథ్ వాహనాల యజమానులను హెచ్చరించారు. శామిర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్సార్ చౌరస్తా, అలియాబాద్ చౌరస్తాలో ఆయన ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4గంటల నుంచి 6గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మొత్తం 56 ఆటోలు తనిఖీ చేశామని, సరియైన పత్రాలు లేని 5వాహనాలతో పాటు మొత్తం 13 వాహనాలకు చలాన్లు విధించామని తెలిపారు. అనంతరం వెహికిల్ నిబంధనలపై వాహనాల యజమానులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు హారిక, దశరథ, ఏ ఎస్ ఐ , సిబ్బంది పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక పనులను ప్రారంభించిన వడ్డెర సంఘం

- శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించడం పట్ల నేతల హర్షం



**జయభేరి, నవంబర్ 14:**

మేడ్చల్ జిల్లా మల్కాజ్ గిరి మున్సిపాలిటీ పరిధిలోని మౌలాలి గాంధీ నగర్ లో గల శ్మశాన వాటిక ఏళ్ళ తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ విషయమై తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మరియు జీహెచ్ ఎంసీ కమిషనర్ గా విధులు నిర్వర్తించిన అమ్రాపాలి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించి 21 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మరియు జీహెచ్ ఎంసీ కమిషనర్ అమ్రపాలికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు, వైస్ చైర్మన్ గండికోట కుమార్, నాయకులు వినోద్ యాదవ్, వెంకటేష్, నర్సింగ రావ్, రమేష్, అజయ్, బీంరాజ్, షకీల్, ఫైజల్, ఇంతాజ్, బాలరాజు, రాజు, సుధాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరయాంజాల్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- పలువురు నేతలు.. విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ



**జయభేరి, నవంబర్ 14:**

భారత దేశ మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతిని మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కట్ట మీనా, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నరసింహారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ కార్యదర్శి గంధం ప్రవీణ్ కుమార్ గౌడ్, మహమ్మద్ అబ్బుతో కలిసి విద్యార్థులకు బిస్కెట్ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వేచ్ఛా భారతం, నెహ్రూ స్వప్నం అని, అభ్యుదయ భారతం ఆయన లక్ష్యం స్వప్నాన్ని నిజం చేసిన యోధుడు లక్ష్యానికి బాటలు వేసిన నాయకుడు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ కొనియాడారు. నెహ్రూకు పిల్లలంటే చాలా మక్కువ అని ఆయన జయంతి రోజును స్మరించుకుంటూ బాలలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## బాలల దినోత్సవ వేడుకల్లో కేటీఎస్ విద్యార్థులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పండిట్ జవహర్లాల్ నెహ్రూ యొక్క జయంతి సందర్భంగా చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి పూలవేసి ఘనంగా నివాళలు అర్పించి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు ఆట పాటలతో సందడి చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని కొనియాడారు. విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తులో ఎన్నో ఉన్నతమైన స్థాయికి పోవాలని ఆకాంక్షించారు.దేశానికి స్వాతంత్రము తెచ్చిపెట్టిన మహనీయులను మరువరాదని, వారి యొక్క జయంతి, వర్ధంతులను నిర్వహించుకోవాలని, భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రు చాచాజీ పండిత్ జి గా ప్రచారం పొందిన రచయితని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా కులగణన సర్వేను నిర్వహించాలి

- ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన సర్వేను నిర్వహిస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సూర్య తండా గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటూ వస్తుందని, అందులో భాగంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన సర్వేను చేపట్టాము అని అన్నారు. ఎన్యూమరేటర్లుకు ఖచ్చితమైన సమాచారాన్ని తెలిపి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రతి ఇంటిని సందర్శించి సమగ్ర సమాచారం సేకరించాలని ఎన్యుమారేటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణారెడ్డి,ఎంపిడిఓ డానియల్,ఏఈ శంకర్, అధికారులు శ్రీరామ్, ప్రవీణ్ మాజీ సర్పంచ్ నాయరాయణ నాయక్,నేనావత్ గోపాల్ నాయక్,హన్మంతు, రెడ్యు, లచ్చిరామ్, కొర్ర రవి నాయక్, దాంజిలాల్, దాస్య,కిషన్,గోపాల్, లాలు, రాజు, మణిపాల్,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్,నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



**జయభేరి, చందంపేట :**

బాలల దినోత్సవం పురస్కరించుకొని చందంపేట మండల కేంద్రం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ లయన్ వనం శ్రీనివాసులు నాగలక్ష్మిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు వకృత్వ,వ్యాసరచన,క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ చందర్ నాయక్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ నీలా బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి లయన్ కుంచకూరి లక్ష్మణ్, వనం శ్రీనివాసులు, గోవింద్ కొండయ్య ఉపాధ్యాయులు విజయ,మధు తదితరులు పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ 135వ జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి వేడుక పెన్షనర్స్ భవనం నందు చిత్రపటానికి పుష్పమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలనచేసి నివాళులు అర్పించి వారి గొప్పతనం, దేశానికి స్వాతంత్ర కొరకు అనంతరం మొదటి ప్రధాన మంత్రిగా వారి సేవలను కార్యవర్గం సభ్యులు పురుషోత్తం కొనియాడినారు. ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు తాను అందజేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ మరియు కార్యవర్గం సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్లాల్ నెహ్రూ 135వ జయంతి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి అధ్యక్షులు NVT సభ్యులు, చిన్నారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అధ్యక్షులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రము తెచ్చిపెట్టిన మహనీయులను మరువరాదని, వారి యొక్క జయంతి వర్ధంతులను నిర్వహించుకోవాలని, భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రు చాచాజీ పండిత్ జి గా ప్రచారం పొందిన రచయితని. పండితుడు, రాజకీయవేత, పిల్లలు సమాజానికి పునాదుల వంటి వారు అని, దేశ భవిష్యత్తు వారిపైనే ఆధారపడి ఉందని, లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనదని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, రాజకుమార్ రెడ్డి తాళ్ల సురేష్, వేముల రాజు, ఫోటో స్టూడియో అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, హరికృష్ణ ,చక్రపాణి, గణేశ్, కిరణ్ సాయి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది మహేందర్, జాంగిర్ ,కౌమది, చరణ్, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల చేరలో గెడ్డవాగు

## నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు

- గెడ్డల కబ్జాలకు పంచాయతీ నుంచి దొరుకుతున్న పెద్ద మొత్తములో బోరసా

**జయభేరి, పరవాడ:**







మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామం రోజురోజుకి నలు వైపుల నుంచి విస్తరిస్తుడడంతో భవన నిర్మాణాలు ఎక్కువుగా సాగుతున్నాయి ఇదే అదునుగా గెడ్డ వాగులకు దగ్గరగా ఉన్న భవన యజమానులు అవకాశం ఉన్నంతవరకు గెడ్డవాగులు అడ్డు అదుపు లేకుండా ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. దీనికి తోడు గ్రామంలో పంచాయతీని ఎలుతున్న పెద్ద మనుషులు,అధికారులు ఒకే బాట ఒకే మాట మీద ఉంటుండడంతో అవకాశావాదులకు పెద్ద మొత్తముతో పెద్ద బోరసాలే దక్కుతున్నాయి. ఇటీవల పరవాడ పంచాయతీలో సర్వే నెంబర్206లో ఉన్న గెడ్డను అనుకోని కట్టిన కట్టడాలు మోనపెన్నడు లేని విధంగా గెడ్డ అక్రమించి అడ్డగోలు నిర్మాణాలు జరిగాయి. ఇలాంటి కట్టడాలును అరికట్టాల్సిన పంచాయతీ అధికారులు భవన యజమానులు ఇచ్చే కాసుల వర్షం లో తడుస్తూ అక్రమ కట్టడాలకు అడ్డంగా పంచాయతీ పెద్దలుతో కలిసి ప్రభుత్వ అధికారులే నిలుస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పరవాడ గ్రామంలో సర్వే నెంబర్ 206 గెడ్డ వాగులలో జరిగిన అక్రమ నిర్మానాలు గురించి దాని వెనుక నడిచిన కథలు, వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇదే గెడ్డలో అక్రమాలను మునుపు ప్రభుత్వ అధికారులు తొలిగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు ఇంత జరిగిన అధికారులు ఎవ్వరూ మాట్లాడకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. గ్రామకంఠంలో నిర్మిస్తున్న భవనాలకి ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ వరకు ప్లానింగ్ అప్రూవల్ పంచాయతీ కార్యదర్శి ఇవ్వాలి అలాంటిది ఫోర్త్ ఫ్లోర్ పెంట్ హౌస్ వరకు కట్టిన, వాటి వరకు ప్లాన్ అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన పంచాయతీ అధికారులు పట్టించుకోలేదు అంటే దీని వెనుక ఏ పెద్ద మనిషి ముందుండి నడిపించారోని ఎంత మొత్తములో వాళ్ళ పేరు వీళ్ళ పేరు చెప్పుకొని దండుకొన్నారోనని ఈ అనుమతులు లేని అక్రమ కట్టడం,గెడ్డ కబ్జాకు గురవ్వడం వెనుక ఎంత కథ నడిచిందోనని గ్రామంలో ప్రజలకు ఇప్పుడప్పుడే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. గ్రామంలో ఏ గెడ్డ పక్కన ఇల్లులు నిర్మాణాలు చేపడుతున్న దానికి ఓ లెక్క దానికి పంచాయతీ పెద్దలు, అధికారులు అభయం పుష్కళంగా ఉంటుండడంతో భవన యజమానులకు ఆనందంకి అవదలు లేకుండా పోతున్నాయని గ్రామ ప్రజానీకం నుంచి అభిప్రాయాలూ వ్యక్తం అవ్వుతున్నాయి.మరి ఇప్పటికయినా మండల అధికారులు మేల్కొని జరుగుతున్న కబ్జాలకు మూలలను వెలుగులోకి తేవాలని కబ్జాలకు వాత్తసు పలుకుతున్నవారి మీద చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# న్యూ ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో విశ్వకర్మ లీడర్స్ అవార్డుల ప్రధానం

- ఉత్తమ సేవలకు గాను అవార్డును అందుకున్న వర్ణోజీ బాలకృష్ణ
- అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన వర్ణోజీ బాలకృష్ణ

**జయభేరి, నవంబర్ 14:**



విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లి లోని తెలంగాణ భవన్ లో భారతదేశంలోని 12 రాష్ట్రలకు చెందిన విశ్వకర్మ సంఘం సభ్యులు సమాజానికి చేసిన సేవను గుర్తించి విశ్వకర్మ లీడర్స్ అవార్డ్స్ ను బహుకరించారు .ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, నాగర్ కర్నూల్ ఏంపీ మల్లు రవి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ శాసన సభ స్పీకర్ సిరికొండ మధుసూదన చారీ, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ బీసీ సంఘాల అధ్యక్షులు కుందరం గణేష్ చారీ, తెలంగాణ మనుమయ సంఘం అధ్యక్షులు కృష్ణమచారీ, విశ్వ కర్మ నాలెడ్జ్ సెంటర్ న్యూ ఢిల్లీ చీఫ్ ఫౌండర్ నీలందుల పుష్పగిరిలు హాజరయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా మూడుచింతలపల్లి మండల విశ్వకర్మ అధ్యక్షులు , కాంగ్రెస్ నాయకులు,వర్ణోజీ బాల కృష్ణకు విశ్వకర్మ లీడర్ అవార్డును అందచేశారు. విశ్వకర్మ సంఘం సభ్యులకు వారు చేస్తున్న సేవలు చిరస్మరణీయం అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో, మాజీ రాష్ట్ర విశ్వకర్మ సంఘం కార్యదర్శి ముత్యాల లక్ష్మణ్ చారీ, మేడ్చల్ జిల్లా విశ్వ కర్మ అధ్యక్షులు భాష పల్లి రమేష్ చారీ, మూడు చింతల పల్లి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి ఆంజనేయులు చారీ, సంఘం ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.





## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

- ఉప్పర్ పల్లిలో ఘటన

**జయభేరి, నవంబర్ 14:**

మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా ఉప్పర్ పల్లిలో చోటు చేసుకుంది. వనపర్తికి చెందిన తిరుపతి (37) వృత్తి రీత్యా డ్రైవర్. ఇతనికి ఇద్దరు భార్యలు. కాగా ఇటీవల కుటుంబంలో గొడవలు జరగగా తిరుపతి వేరుగా ఉంటున్నాడు. అయితే తిరుపతికి మతిస్థిమితం సరిగా ఉండదు. అయితే ఇతని అన్న కావలి అబ్దుల్లా ఉప్పర్ పల్లిలో నివాసం ఉండగా ఈ నెల 4 న ఆయన ఇంటికి వచ్చాడు. 2 రోజులు అక్కడ ఉన్న తిరుపతి కూరగాయల మార్కెట్ కు వెళ్తానని రాత్రి 8 గంటల సమయంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత సేపటికీ తిరుపతి రాకపోవడంతో అతని అన్న అబ్దుల్లా పరిసర ప్రాంతాలలో వెతికారు. బయటకు వెళ్లినపుడు ఎల్లో కలర్ టీ షర్ట్, మెరూన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, తెలుగు, హింది భాషల్లో మాట్లాడతారని వెల్లడించారు.

# తొలి తెలుగు కవయిత్రి విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం బాధాకరం


- నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ్ వీర్ రెడ్డి స్పందించి మొల్ల గారి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి
- దేవరకొండ డివిజన్ కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్

**జయభేరి, కొండమల్లేపల్లి :**




ఇటీవల నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో చేపట్టినటువంటి తొలి తెలుగు కవయిత్రి మొల్ల గారి విగ్రహ ప్రతిష్టకు సిద్ధం చేసిన దిమ్మెను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దేవరకొండ డివిజన్ కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లిలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగు భాషలో సరళమైన పదాలతో అందరికీ అర్థమయ్యేలా రచించిన తొలి తెలుగు కవయిత్రిగా ఆతుకూరి మొల్ల గారు గుర్తింపు పొందారని, ఆమె కుమ్మరి కులస్తుల ఆరాధ్య దైవంగా పిలవబడుతుందన్నారు. కుమ్మరి కులానికే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలకు సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులో శాస్త్రీయ అక్షరం జ్ఞానంతో కాకుండా భగవద్దత్తమైన దేవుడిచ్చిన వర ప్రసాదంతో కవిత్వాన్ని రాసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 13న మొల్లమాంబ గారి జన్మదిన వేడుకను ప్రభుత్వపరంగా జరుపుకుంటామని అటువంటి మహానుభావురాలి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం కులాలకతీతంగా, పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. కొంతమంది రాజకీయ లబ్ధి కోసం మొల్లా గారి విగ్రహ ప్రతిష్టాపన అడ్డుకోవడం తగదన్నారు. ఆతుకూరి మొల్ల గారు కడప జిల్లాలోని గోపవరం అనే చిన్న గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిందని అన్నారు. ఆమె 16వ శతాబ్దం కాలంలో, 1440 నుండి 1530 కాలంలో కవయిత్రిగా చలామణి అయినట్లు చరిత్ర చెబుతుంది అన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రసిద్ధ కవులలో ఒకరిగా మొల్ల గుర్తింపు పొందారన్నారు. ఆమె ప్రతిభా పాటవాలను గుర్తించిన భారత ప్రభుత్వం 2017 సంవత్సరం ఏప్రిల్ 26న 5 రూపాయల తపాలా స్టాంపును విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆమె రచనా సరళి బంగారంలో మణులు పొదిగిన విధంగా చాలా చక్కటి సంభాషణలో పొదిగి ఉండేదని గుర్తు చేశారు. అటువంటి గొప్ప మహానుభావురాలి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడంతో అందరు సహకరించాలి గాని అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడైనా నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి స్పందించి,మా ఆరాధ్య దైవమైన మొల్లా గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘం మండల కన్వీనర్ ఏరుకొండ రాము, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి జంగయ్య (6 TV రిపోర్టర్ )తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి శంకర్, బొడ్డుపల్లి ముత్యాలు, బొడ్డుపల్లి రమేష్, తోటపల్లి శ్రీను, బొడ్డుపల్లి బాలకృష్ణ, ఏరుకొండ సైదులు, మంచికంటి కిరణ్, తోటపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే డయల్ యువర్ డీఎం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికై సలహాలు సూచనలు కొరకు డయల్ యువర్ డి ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక డిపో మేనేజర్ రమేష్‌బాబు తెలిపారు.నేడు మధ్యాహ్నం3.00 నుండి 4:00 గంటల వరకూ డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. దేవరకొండ డిపో పరిధిలో, ఆర్టీసీ బస్సులకు సంబంధించిన ఏమయినా సూచనలు ,సలహాలు లేదా ఏవైనా సమస్యలను తెలియజేయడానికి ,పైన సూచించిన సమయంలో 9959226 311 నంబర్ కు డయల్ చేయవలసిందిగా కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చేస్తాం

■ జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 14 :**



గజ్వేల్ మండలంలోని ఆర్అండ్ఆర్ కాలని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని కావున తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలకే పంపి మరింత బలోపేతం చేయాలని కోరుతూ పద్య&గద్య పఠనం లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులని అందజేసి పాఠశాల పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా పాఠశాలలో కలెక్టర్ నిధులచే కొనుగోలు చేసిన సైన్స్ పరికరాల ల్యాబ్ ను ప్రారంభించారు. మల్లన్నసాగర్ లో అన్నీ కోల్పోయి వచ్చిన తమ పిల్లల భవిష్యత్తుకు ఈ పాఠశాల అనతి కాలంలోనే బంగారు బాటగా రూపుదిద్దుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరీముద్దీన్ గ్రామ పెద్దలు తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## కర్కపట్ల గ్రామస్తులు సమన్వయం పాటించండి..!

■ గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి

**జయభేరి, మర్కుక్, నవంబర్ 14 :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద కర్కపట్ల గ్రామ మత్తడి మైసమ్మ దేవాలయం స్థలం వివాదం గురించి గ్రామస్తులు జోడాస్ కంపెనీ అధికారులు రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, అఖిలపక్షం నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కర్కపట్ల గ్రామ ముత్తడి మైసమ్మ దేవాలయం స్థలం సున్నితమైన అంశం అని, సమస్యకు పరిష్కారం వస్తుందని, గ్రామస్థులు సమన్వయం పాటించాలని సూచించారు..అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి, కర్కపట్ల గ్రామ మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కర్కపట్ల మత్తడి మైసమ్మ దేవాలయం స్థలాన్ని యధావిధిగా కేటాయించాలని కంపెనీ యాజమాన్యానికి విన్నవించడం జరిగిందని తెలిపారు.



## మధ్యాహ్న భోజన పథక నిధులను పెంచాలి

■ బొచ్చు కళ్యాణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు
■ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా

**జయభేరి, పరకాల, నవంబర్ 14:**

గురువారం పరకాల పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివేటటువంటి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం నిధులను పెంచాలని నిరసిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్నా ఇంతవరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం జిల్లా, మండల స్థాయిలో విద్యాశాఖ అధికారుల పనితీరు మందగించిందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తు ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పట్టించుకోకుండా గాలిక వదిలేసారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలని అలాగే వసతి గృహాలకు మెస్ ఛార్జీలు పెంచిన విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేటువంటి విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి కూడా పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచి నాణ్యమైన భోజనాన్ని అలాగే వసతులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ మండల నాయకుడు బొజ్జ హేమంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి కొగిల సాయి తేజ, మహేష్, సురేష్, వంశీ, సాయి కృష్ణ, ఉదయ్ పాల్గొన్నారు.

# కార్మికుల గొంతు నొక్కడానికై ఉద్దేశించిన స్వాట్ ను ఉపసంహరించాలి

■ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**



పరవాడ అనకాపల్లి జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ వారు మంగళవారం జిల్లాలో కార్మికుల ఆందోళనలను అణిచివేయడానికి ప్రత్యేక దళాన్ని (స్వాట్) ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇది నిరంకుశ చర్యలకు దారి తీయడమే. అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.ప్రజాస్వామ్య దేశంలో కార్మికులు, ప్రజలు తమ సమస్యలపై నిరసన తెలియజేసే హక్కు ఉంది. 1926 బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన కార్మిక చట్టాలకి భిన్నంగా ఉగ్రవాదుల్ని అనిచేటట్టు కార్మిక పోరాటాలని అణచడానికి స్వాట్ అనే దళాన్ని 30 మందితో ఏర్పాటు చేసినట్టు, ఈదళంకి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కార్మికుల ఆందోళన సందర్భంగా అణిచివేయడానికి తయారు చేసినట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమలు రావడానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అనేక రాయితీలను ప్రకటించి, ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతున్నది. వచ్చిన కంపెనీలు కార్మికుల చట్టాలు అమలు చేయకుండా, తమ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నాయి. ప్రశ్నించే కార్మిక వర్గాన్ని గొంతు నొక్కడానికి ఈ స్వాట్ దళం పనిచేసేటట్టు జిల్లా ఎస్పీ ప్రకటించడం దుర్మార్గం. కార్మికులు తమ సమస్యలు పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తారు తప్ప కావాలని ఎవరు ఆందోళనలు నిర్వహించరు. చేతనైతే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. అంతేతప్ప ప్రశ్నించే వారి గొంతు నొక్కడానికి ఇటువంటి దళాలని ఏర్పాటు చేయడం సరైనది కాదని, వెంటనే ఈ దళాన్ని ఉపసంహరించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరడం ఖాయం

■ బిజెపి పార్లమెంట్ కోకన్వీనర్ నలగామ శ్రీనివాస్




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 14 :**

గజ్వేల్ పట్టణంలో స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్లో బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ బూత్ కమిటీల వర్కుషాప్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నలగామ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో బిజెపి గెలిచే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీకి మెరుగైన ఓట్లు రావడం అదేవిధంగా ఎంపీ ఎలక్షన్లో పట్టణంలో భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించడం పట్టణ ప్రజలు బిజెపిని అక్కున చేర్చుకున్నారు. కావున ఇప్పటివరకు మెరుగైన సభ్యత్వం చేసిన బిజెపి కార్యకర్తలను అభినందిస్తూ రాబోయే రోజుల్లో బలమైన బూత్ కమిటీలను వేసుకొని మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధరం గురువా రెడ్డి, యెల్లు రామిరెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు మహేందర్, మంద వెంకట్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మద్దురి నరసింహ, చెప్యాల వెంకటరెడ్డి, మైస విజయ్, వడ్డేపల్లి ప్రసాద్, కిష్టా గౌడ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్, మర్కంటి ఏగొండ, అలెటి సుమతి, కుంకుమ రాణి, మత్తూరి మమత, దూల రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రికెట్, షటిల్ కిట్లు అందచేత

■ ఫౌండేషన్ సభ్యులను అభినందించిన పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు వసంత కుమారి

**జయభేరి, నవంబర్ 14:**



బాలల దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా తూంకుంట లోని ఉన్నత పాఠశాలలో దాట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాయ్ ఆఫ్ గివింగ్ అనే ప్రోగ్రాం లో బాగంగా విద్యార్థులకు షటిల్, క్రికెట్ కిట్లు చెస్, క్యారమ్స్ మరియు 10 వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ లు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు మాట్లాడుతూ దాట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సహకారం అందించడం సంతోషకరం అన్నారు. ఇదే విధంగా వారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు వసంత కుమారి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీదేవ, దాట్ల ఫౌండేషన్ వాలంటీర్స్ సౌమ్య, వైష్ణవి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుమలేష్, అన్నపూర్ణ, నాగ శారద, వనజ, శ్రీనివాస్ రెడ్డి, రజినీ, వరలక్ష్మి, భాగ్యరేఖ, మహేష్, శ్రీదేవి, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ వర్ధంతి



**జయభేరి, పరకాల, నవంబర్ 14:**

పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మాజీ ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై, నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. E కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, కాంగ్రేస్ పట్టణ, మండల శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అధికసంఖ్య పాల్గొన్నారు.

## రైతులను రాజుగా చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
■ పెద్దపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**జయభేరి, పరకాల, నవంబర్ 14:**

రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజమే ఆర్థికాభివృద్ధికిమూలం

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 14:**

సంపాధన కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ఆర్థికాభివృద్ధికి మూలం అని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడిందన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి ఒక్కరు వ్యాయమం, యోగా చేయడం ఆరోగ్యనియమాలు పాటించడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

■ ఎమ్మెల్యే రేవూ
■ ఐకెపి ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**జయభేరి, పరకాల, నవంబర్ 14:**



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని, మద్దతు ధర పొందాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. నడికూడా మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.
కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.




# 40 రోజులు నరకం చూశానంటూ యాంకర్ పోస్ట్

బిగ్ బాస్ ఫేమ్, టెలివిజన్ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. స్టార్ హీరోల ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లలో తన యాంకరింగ్‌తో అందరిని కట్టిపడేస్తుంది ఈ భామ. అయితే స్రవంతి ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్నానని.. 40 రోజులుగా విప రీతమైన బ్లీడింగ్‌తో నరకం చూస్తున్నాను అని సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. ముఖ్యంగా ఈ పోస్ట్ ఆడవారికోసం అంటూ తెలిపింది. ఇంతకీ స్రవంతి ఏమని పోస్ట్ చేసిందంటే.. అస్సలు ఇలాంటి పోస్ట్ పెడతాను అని నేను ఎప్పుడు అనుకోలేదు. ఇప్పుడు పెట్టక తప్పట్లేదు. కేవలం అవగాహన కోసం మాత్రమే ఈ పోస్ట్ పెడుతున్న ముఖ్యంగా ఈ పోస్ట్ ఆడవారికోసం అంటూ తెలిపింది. గత 35 - 40 రోజుల నుంచి నాకు విపరీతమైన బ్లీడింగ్ అవుతుంది. రకరకాల మెడిసిన్స్ వాడాను. అయితే ఈ విషయంలో డాక్టర్ ని కలిసే టైంలేక స్కానింగ్ చేయించుకోలేదు. ఒకరోజు షూట్ మార్నింగ్ 6:45 నుండి తర్వాతి రోజు ఉదయం 2.45 వరకు జరిగింది. ఆ సమయంలోనే విపరీతమైన కడుపునొప్పి వచ్చి డాక్టర్ దగ్గరికి వెళ్లాను. అప్పుడు తెలిసింది ఇది చిన్న సమస్య కాదు అని.. వెంటనే ఆసుపత్రిలో జాయిన్ అయ్యి సర్జరీ కి వెళ్లాల్సి వచ్చింది. ఇంకా నేను కంప్లీట్ గా రికవర్ అవ్వడానికి 5 వారాలు అయిన పడుతుంది. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నాను అంటే.. ఇంతకుముందే నేను కొన్ని షూట్స్ కోసం డేట్స్ ఇచ్చేసాను. మళ్ళీ హెల్త్ బాలేదు అని పర్మిషన్ అడిగితే వాళ్ళు ఏమనుకుంటారో అని అడగకుండా ఉండకండి. అలా ఉన్నందుకే నాకు ఈ పరిస్థితి వచ్చింది. ముందు హెల్త్ జాగ్రత్తగా కాపాడుకోండి. ఇవన్నీ ఆటోమేటిక్ గా సెట్ అవుతాయి అంటూ స్రవంతి రాసుకొచ్చింది.



# అలా మొదలైన ప్రేమకథ!

అగ్ర నాయిక నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్‌స్టార్ అని గర్వంగా పిలుచుకుంటారు. బుల్లితెర ప్రయోక్తగా కెరీర్‌ను మొదలుపెట్టి అగ్ర కథానాయికగా ఎదిగిన ఆమె ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ నేపథ్యంలో 'నయనతార: బీయాండ్ ది ఫెయిరీటేల్' పేరుతో ఆమె విజయవంతమైన సినీ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రూపొందిన డాక్యుమెంటరీ త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఇందులో ఆమె వ్యక్తిగత, సినీ జర్నీకి సంబంధించిన అనేక ఆసక్తికరమైన అంశాలను పొందుపరిచారు. తమిళ దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో నయనతార ప్రేమాయణం, పెళ్లి వరకు సాగిన వారి ప్రయాణాన్ని కూడా ఈ డాక్యుమెంటరీలో వివరించారని తెలిసింది. ఈ సందర్భంగా విఘ్నేష్ శివన్‌తో తాను ప్రేమలో పడిన క్షణాలను నయనతార గుర్తుచేసుకుంది. విఘ్నేష్‌శివన్ దర్శకత్వం వహించిన 'నానుమ్ రౌడీదాన్' (2015) సెట్స్‌లో తొలిసారి వీరిద్దరూ కలుసుకున్నారు. నయనతార మాట్లాడుతూ 'పాండిచ్చేరిలోని ఓ మారుమూల ప్రాంతంలో షూటింగ్ పెట్టారు. విజయ్ సేతుపతి మీద సీన్స్ షూట్ చేస్తున్నారు. అప్పుడే నేను దూరంగా విఘ్నేష్ శివన్‌ను గమనించా. మోముపై చెరగని చిరునవ్వు, సన్నివేశాన్ని వివరించే శైలి, దర్శకుడిగా అతని ప్రత్యేకమైన పనితీరు నన్ను ఆకట్టుకుంది. ఆ క్షణంలోనే అతని ప్రేమలో పడిపోయా' అని నయనతార చెప్పింది. దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ ప్రేమాయణం అనంతరం 2022 జూన్ 9న ఈ జంట వివాహం చేసుకున్నారు. ఈ దంపతులు సరోగసీ విధానం ద్వారా ఉయిర్, ఉలగం అనే కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు.





# సాహసగాథలో రామావతారం

మహేశ్ తన రెండో సినిమా 'యువరాజు'లోని ఓ పాటలో కృష్ణుడిగా కనిపించి అభిమానుల్ని అలరించారు. ఆ తర్వాత మళ్లీ ఆయన పౌరాణిక గెటప్పులో కనిపించిన దాఖలాల్లేవు. అయితే.. త్వరలోనే శ్రీరాముడిగా మహేశ్ దర్శనమివ్వబోతున్నాడట. రాజమౌళి సినిమాలో మహేశ్ ఈ ఫీట్ చేయబోతున్నట్టు సోషల్‌మీడియాలో కథనాలు బలంగానే వినిపిస్తున్నాయి. వారణాసిలో పుట్టి అమెజాన్ అడవుల్లో కొనసాగే ఈ కథలో రామాయణకావ్యం కీలకంగా ఉంటుందట. ఈ నేపథ్యంలోనే ఓ సన్నివేశంలో శ్రీరాముడిగా మహేశ్ కనిస్తాడని తెలుస్తున్నది. 'ఆర్ఆర్ఆర్' సినిమా క్లైమాక్స్‌లో అల్లూరి సీతారామరాజుగా రామ్‌చరణ్‌ని చూపించి ప్రేక్షకుల్ని రోమాంచితుల్ని చేశారు రాజమౌళి. ప్రస్తుతం వినిపిస్తున్న ఈ వార్తే నిజమై రామచంద్రమూర్తిగా మహేశ్ దర్శనమిస్తే.. ఆ ఇంపాక్ట్ 'ఆర్ఆర్ఆర్'కి మించి ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రాబిన్‌హుడ్ కామెడీ హంగామా



'డబ్బు కోసం రాబిన్‌హుడ్ ఎంత దూరమైనా వెళతాడు. సంపన్నులను లక్ష్యంగా చేసుకొని చోరీలు చేస్తుంటాడు. అతనికి నిర్దిష్టమైన అజెండా అంటూ ఏమీ లేదు. కేవలం డబ్బు సంపాదించడమే ఏకైక లక్ష్యం. మరి అలాంటి డేరింగ్ రాబిన్‌హుడ్ జర్నీ ఏమిటో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే' అంటోంది చిత్ర బృందం. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందుతున్న హీస్ట్ కామెడీ చిత్రం 'రాబిన్‌హుడ్'. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. డిసెంబర్ 25న విడుదలకానుంది. గురువారం టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రాబిన్‌హుడ్‌గా డిఫరెంట్ గెటప్పుల్లో నితిన్ ఆకట్టుకున్నాడు. ఆయన లుక్స్ కూడా స్టైలిష్‌గా ఉన్నాయి. వినోదం, యాక్షన్ అంశాలతో టీజర్ ఇంట్రెస్టింగ్‌గా సాగింది. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో నితిన్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని, వినోదానికి పెద్దపీట వేశామని మేకర్స్ తెలిపారు. శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచనదర్శకత్వం: వెంకీ కుడుముల.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com